నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
1 ఏప్రియల్
2024
పేజీలు 8

అమరావతి
గుంటూరు, కృష్ణా

# చంద్రబాబుకు పేదలంటే చులకన

**వచ్చే ఎన్నికల్లో పేదలంతా చంద్రబాబుకు బుద్ధి చెప్పడానికి సిద్ధం**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పేదవర్గాల వారంటే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి చులకన అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక చంద్రమౌళి నగర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏకంగా వందకు పైగా ఎస్సీ కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరాయి. మంత్రి రజిని వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రక్కు డ్రైవర్‌కు, ఉపాధి కూలీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారంటూ చంద్రబాబునాయుడు అవహేళనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశాలు దక్కేలా టీడీపీ చేస్తోందని ఆరోపించారు. దశాబ్దాలుగా టీడీపీని నమ్ముకుని పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారికి టీడీపీ మొండిచేయి చూపించిందని దుయ్యబట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందుకు భిన్నంగా పయనిస్తోందన్నారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు జెడ్పీ చైర్మన్, కార్పొరేషన్ చైర్మన్, మేయర్ వంటి ఉన్నత పదవులే కాకుండా ఇప్పుడు ఎమ్మెల్యే టిక్కెట్లు కూడా ఇచ్చిందన్నారు. పేదల కోసం పనిచేసే నిజమైన పార్టీ వైఎస్సార్‌సీపీ అని అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న పేదలంతా మిగతా 2లో...



# యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తాం

**పలువురు టీడీపీలో చేరిక**

**టీడీపీ కార్యకర్తలు ఇబ్బంది పెడుతున్న వైసీపీ నేతలు**

**విద్యార్థి విభాగం, ఐటీడీపీ సంయుక్త సమావేశంలో డాక్టర్ పెమ్మసాని**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'టీడీపీ ప్రభుత్వం రాగానే యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో కృషి చేస్తాను.' అని గుంటూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విద్యార్థి విభాగం, ఐటీడీపీ సంయుక్త సమావేశంలో ముఖ్యఅతిథిగా పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జగన్ పాలనలో టీడీపీ నేతలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. నేటి యువత ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. 'వైసీపీ ప్రభుత్వం సోషల్ మీడియా, సిద్ధం

• వివరాలు 2లో..



# కౌంటింగ్ కేంద్రాలు పరిశీలన

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో జిల్లాలోని ఏడు శాసన సభ నియోజకవర్గాలకు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఓటింగ్ అనంతరం ఈవియంల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్లకై ఆచార్య నాగార్జున యూనివర్శిటిలోని పలు విభాగాల గదులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీ, రిటర్నింగ్ అధికారులైన సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ లతో కలసి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈవియం, ఇతర అనుబంధ యూనిట్స్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు, ఇతర రక్షణ చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రాజ్యలక్ష్మీ, ఆర్డిఓ పి. శ్రీఖర్, ఏడి సర్వే నాగశేషు, పెదకాకాని తహశీల్దార్ రత్నం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీపై స్పష్టత

2లో

**సచివాలయాల్లో పెన్షన్ల పంపిణీ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే



# ఎంపీ బాలశౌరి ఒక రాజకీయ బ్రోకర్

2

**గ్రూపులు, గొడవులు పెట్టడమే బాలశౌరి నైజం**

**ఐదేళ్ళు చేయలేని పనులు ఆరు నెలల్లో ఎలా చేస్తారు**

**వాలంటీర్ సేవలను అడ్డుకున్న చంద్రబాబుకి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు : ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు**

(మొదటిపేజీ తరువాయి)



# చంద్రబాబుకు పేదలంటే చులకన

గ్రహిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పేదలంతా ఒకవైపు, పెత్తందారులంతా ఒకవైపు ఉండబోతున్నారని, పేదలంతా ఏకతాటిపై నిలిచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

**టీడీపీలో ఎస్సీలంటే చిన్నచూపు.**

తాను తెలుగుదేశం పార్టీలో 22 ఏళ్లుగా పనిచేస్తున్నానని, ఆ పార్టీకి ఎస్సీ లంటే చిన్నచూపు అని, అందుకే తాను ఎస్సీలను సమున్నతంగా గౌరవిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని గుంటూరు నగర 44వ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మద్దూరి వెంకటేశ్వరరావు తెలిపారు. తాను డివిజన్ ప్రధాన కార్యదర్శిగా, బూత్ కమిటీ ఇన్‌చార్జిగా పార్టీ కోసం అవిశ్రాంతంగా పనిచేశానని అయినా తెలుగుదేశం పార్టీలో తనకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. తనతో పాటు కొరిటెపాడు ప్రాంతానికి చెందిన ఎస్సీలంతా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ మెంబర్లు కొట్టే బాలస్వామి, మీసు చెన్నకేశవరావు, ఎస్సీ సెల్ నాయకుడు వై.యాకోబు, మహిళా నాయకురాలు వల్లపూరి మేరి, బత్తుల రవి, కొట్టే పవన్ కుమార్, వజ్రాల రాజశేఖర్, కోకట్లపల్లి మాణిక్యరావు, అమృతలూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు, పార్టీ నాయకులు విడదల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీపై స్పష్టత ఇచ్చిన ప్రభుత్వం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల పంపిణీపై కొనసాగుతోన్న సందిగ్ధతకు తెరపడింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఇంటింటికీ పింఛన్ల పంపిణీ ఉండదని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆదివారం(సెర్ప్) ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సచివాలయాల్లోనే పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ కారణంగా వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయకూడదని స్పష్టం చేసింది. పింఛను లబ్ధిదారులు ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని సెర్ప్ సూచించింది. పింఛన్లు సహా అన్ని నగదు పంపిణీ పథకాలకు వాలంటీర్లను దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిన విషయం తెలిసిందే. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వారి వద్ద ఉన్న పరికరాలను (మొబైల్స్/ట్యాబ్లెట్స్/ఇతర) జిల్లా ఎన్నికల అధికారుల వద్ద డిపాజిట్ చేసుకోవాలని స్పష్టం చేసింది. అమల్లో ఉన్న పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను ప్రభుత్వ సాధారణ ఉద్యోగుల ద్వారా అందించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రాష్ట్రప్రభుత్వానికి సూచించింది. వాలంటీర్ల పనితీరుపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు, పత్రికల్లో వస్తున్న కథనాలతో పాటు హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి సంజయ్‌కుమార్ శనివారం ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్నారు. వాలంటీర్లు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును ప్రస్తావించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనవద్దని సీఈసీ ఆదేశించినా కొందరు వాలంటీర్లు పెడచెవిన పెడుతున్నారు. వైకాపా అభ్యర్థులకు ఓటేయాలని ప్రచారం చేస్తున్నారు. కొన్నిచోట్ల వైకాపా నేతలే వారిపై ఒత్తిడి తెస్తున్నారు. మరికొన్ని చోట్ల రాజీనామాలు చేయించి మరీ ప్రచారానికి తీసుకెళుతున్నారు. దీంతో వారిని నగదు పంపిణీ ప్రయోజనాలకు దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

# యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తాం



(మొదటిపేజీ తరువాయి)

పోస్టులకు వందల కోట్లు ఖర్చు పెడుతుంది. చాలామంది మమ్మల్ని అడుగుతున్నారు మీరు ఎందుకు ఖర్చు పెట్టడం లేదని? అలాంటి వాళ్లకు మేము ఒకటే చెబుతున్నాం. మా దగ్గర అవినీతి సొమ్ము లేదు.' అని స్పష్టంగా చెప్పగలనని ఆయన తెలిపారు. అలాగే పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి గెలుపు ఎంత అవసరమో అందరికీ తెలుసని, ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలను వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ఆమె కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రచారం ఎక్కువ శాతం యువతపైని జరుగుతున్నాయని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీ, కిరణన్న జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావు పాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పెమ్మసాని ఆధ్వర్యంలో చేరికలు**

తూర్పు నియోజకవర్గం వైసిపి నుంచి టీడీపీకి లోకి వచ్చిన దాసరి శ్రీనివాసరావు, అనుచరులు తూర్పు నియోజకవర్గంలోని షాప్ ఎంప్లాయిస్ కాలనీలో నివసించే దాసరి శ్రీనివాసరావు, ఆయన అనుచరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి చంద్రశేఖర్, తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ చేరికలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ పార్టీలోకి కొత్తగా వచ్చినప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు సాధారణమని, వాటన్నిటిని తట్టుకొని అధిగమించి ముందుకు కొనసాగినంత కాలం, తాను అండగా ఉంటానని చెప్పారు. నసీర్ అహ్మద్: దాసరి శ్రీనివాసరావు చేరిక ఈరోజు మర్చిపోలేని ఘటన అన్నారు. రాజధాని ప్రాంతానికి పెమ్మసాని ఎంపీగా రావడం తమ అందరి అదృష్టం అన్నారు. ఓటర్లందరూ తమను ఆశీర్వదించాలని కోరారు. మాకినేని పెద్ద రత్తయ్య మాట్లాడుతూ ప్రజలకు పట్టిన దుర్మార్గపు పాలన పోయి, శుభిక్ష పాలన రావాలని, ప్రస్తుతం మనకు డైనమిక్ ఎంపీ, నాయకులు ఉన్నారని, రాబోయే రోజుల్లో మన గలాన్ని పార్లమెంట్లో కచ్చితంగా వినిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని నమ్మి దాసరి శ్రీనివాసరావు పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పెమ్మసాని పార్టీలోకి వచ్చాక టీడీపీలోకి చేరికలు పెరిగాయని, ఇది పార్టీ బలోపేతానికి మంచి సంకేతాలు అని ఆయన అన్నారు. అలాగే నసీర్ గురించి మాట్లాడుతూ ఆయన ఏడాదిలో 364 రోజులు పార్టీ కోసం పనిచేసే వ్యక్తి అని చెప్పారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మ్యానీ, గుంటూరు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్, మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బాలశౌరి ఒక రాజకీయ బ్రోకర్



**గ్రూపులు, గొడవలు పెట్టడమే బాలశౌరి నైజం**

**ఐదేళ్లు చేయలేని పనులు ఆరు నెలల్లో ఎలా చేస్తారు**

**వాలంటీర్ సేవలను అడ్డుకున్న చంద్రబాబుకి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు**

**ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాయకులు మధ్య గొడవలు, చిచ్చులు పెట్టి ముఠాలుగా విడగొట్టి పబ్బం గడుపుకునే మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఓ రాజకీయ బ్రోకరని ఆరోపించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తీవ్ర స్థాయిలో ఆరోపించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని ఏ ఒక్క ఎమ్మెల్యేతో బాలశౌరికి సఖ్యత లేదని, వర్గాలు, గ్రూపులు కట్టించి నాయకుల మధ్య విభేదాలు సృష్టించారని ఎమ్మెల్యే సింహాద్రి దుయ్యబట్టారు. 2004 ఎన్నికల్లో ఎంపీగా బాలశౌరికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రాజకీయ భిక్ష పెడితే, 2019లో ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి రెండోసారి ఆయనను ఎంపీగా గెలిపించారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగకూడదనే ఉద్దేశ్యంతో ఏటిమొగ - ఎదురుమొండి వారధికి, అవనిగడ్డ - కోడూరు రోడ్డుకి టెండర్లు వేయనీయకుండా బాలశౌరి అడ్డుకున్నారని ఎమ్మెల్యే సింహాద్రి విమర్శించారు. ఆయన జనసేనలోకి వెళ్ళిన తరువాత కోడూరు రోడ్డుకి మోక్షం కలిగిందన్నారు. ఏటిమొగ ఎదురుమొండి వారధి నిర్మాణంకు రూ.109 కోట్లు, అప్రోచ్ రహదారి, ఇతర పనుల కోసం రూ.40 కోట్లు అవసరం అవుతాయని అన్నారు. టెండర్లు పిలవగా ఎన్నికల ముందు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదన్నారు. మళ్ళీ గెలిపిస్తే ఆరు నెలల్లో ఎదురుమొండి వారధి నిర్మిస్తామని గొప్పలు చెప్పే బాలశౌరి ఐదేళ్లు ఎంపీగా ఉండి ఏమీ చేశావని సింహాద్రి ప్రశ్నించారు. మొన్నటి వరకూ ఆహా ఓహో సీఎం జగన్మోహన్‌రెడ్డి బాగా చేశారని చెప్పిన బాలశౌరి పార్టీ మారేసరికి ఏమీ చేయని వ్యక్తిగా ఎలా మారిపోయారో ఆయన సమాధానం చెప్పాలన్నారు. పెడన, గన్నవరంలో బాలశౌరి సర్వే చేయించుకుంటే గతంలో కంటే వైఎస్సార్సీపీకి ప్రజల మద్దతు పెరిగిందని, ఈ విషయాన్నే ఆయన పొరపాటున వాట్సాప్ గ్రూపుల్లోనూ పంపించి తరువాత డిలీట్ చేశారన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ నిధులతో కొన్ని పనులు చేసిన బాలశౌరి అవి తన గొప్పేనని డబ్బాకొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు, పోర్టులు తీసుకొస్తే మచిలీపట్నంలో ఇవి జరగడానికి తన ఘనతే అని బాలశౌరి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మచిలీపట్నం పార్లమెంట్కు వైఎస్సార్సీపీకి ఓ మంచి వ్యక్తి, మనసున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు పోటీలో ఉన్నారని, ఈ సారి ఎంపీ సీటుతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేస్తుందని ఎమ్మెల్యే సింహాద్రి జోస్యం చెప్పారు. చంద్రబాబుకి వృద్ధుల పాపం తగులుతుంది– ఎమ్మెల్యే సింహాద్రి: వాలంటీర్ల ద్వారా ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటికొచ్చి వృద్ధులకు పింఛన్లు అందిస్తున్నారని, మాజీ ఎన్నికల కమీషన్ నిమ్మగడ్డ రమేష్ ని అడ్డం పెట్టుకుని వాలంటీర్ సేవలను ఆపించిన చంద్రబాబుకి వృద్ధుల ఉసురు కొడుతుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు చెప్పారు. వాలంటీర్ల సేవలు చూసి తొలినుంచి చంద్రబాబు భయపడుతున్నారని, వాలంటీర్లు యువతులను మాయం చేసేవారిగా, మూటలు మోసేవారిగా అభివర్ణించిన చంద్రబాబు ఈ సారి ఎన్నికలను అడ్డం పెట్టుకుని వృద్ధులకు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని ఎమ్మెల్యే సింహాద్రి విమర్శించారు. పింఛన్ల కోసం మండుటెండల్లో వెళ్లే వృద్ధులకు ఏదైనా జరిగితే వారి ఉసురు చంద్రబాబు ఖచ్చితంగా తగులుతుందన్నారు. పేదలకు రాజకీయ భవితవ్యం ఇవ్వాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ట్రక్ డ్రైవర్ కు ఎమ్మెల్యే సీటు ఇస్తే ట్రక్ డ్రైవర్ కు ఎమ్మెల్యే సీటా అంటూ చంద్రబాబు హేళనగా మాట్లాడం ఆయన కుల దురహంకారానికి నిదర్శనమన్నారు. పేదలన్నా, ఎస్సీ, బీసీలన్నా చంద్రబాబుకు గిట్టదని గతంలో కూడా చాలాసార్లు వారిని కించపరుస్తూ మాట్లాడిన విషయాన్ని ఎమ్మెల్యే సింహాద్రి గుర్తు చేశారు. ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ 2004లో మందపాకల కాలువ పనులు చేయిస్తానని బాలశౌరి హామీ ఇస్తే నమ్మి ఓట్లేయించానని, 2019లో మరోసారి ఎంపీ అయినా ఇంతవరకూ ఆ పనిచేయించలేదని చెప్పారు. కొడాలిలో ఇలాగే హామీ ఇచ్చి వదిలేశారని, నియోజకవర్గంలో నాయకులను ముఠాలుగా విడగొట్టి గొడవలు పెట్టడం తప్ప బాలశౌరి చేసిందేమీ లేదని కడవకొల్లు విమర్శించారు. రూ.2 కోట్ల వరకూ షూరిటీలేని రుణాలు ఇప్పిస్తామని గుల్లలమోద ప్రజలను నమ్మించి మోసం చేశారని ఒక్కరికీ రుణాలు ఇప్పించలేదన్నారు. 2004లో ఆయన చేసిన వాగ్దానాలు మురిగిపోయాయని, మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న బాలశౌరిని నమ్మొద్దని కడవకొల్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్, పార్టీ నాయకులు చిలకలపూడి ధర్మయ్య, చింతలపూడి బాలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టాడు

## డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్: పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "వాలంటీర్లు విధులు నిర్వహించకుండా చంద్రబాబు ఫిర్యాదు చేయడాన్ని" ప్రెస్ నోట్ విడుదల చేసి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి వద్దకే.. చేరుస్తున్న వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు, ఆయన బ్యాచ్ మొదటి నుంచి కుట్రలు చేస్తున్నారు. చివరకు ప్రజలకు సంక్షేమం అందకుండా చేయడానికి కూడా తెలుగుదేశం వెనుకాడలేదు. నందిగామలో కూడా పట్టణానికి, ప్రజలకు మేలు జరిగే పనులు.. రోడ్డు విస్తరణ- డివైడర్ లతో పాటు - సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయించి అభివృద్ధి పనులను ఆపివేయించారు. చంద్రబాబు తీరుతో రాష్ట్రంలో బలవుతున్నది వాలంటీర్లు కాదని... ప్రతినెల ఇంటి వద్ద పెన్షన్లు తీసుకుంటున్న అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగులు, సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులు బలవుతున్నారని.. ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తన తొత్తు నిమ్మగడ్డ రమేష్ తో ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయించి... వాలంటీర్ల సేవలను నిలిపివేయించడం.. అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. వాలంటీర్లను, గ్రామ సచివాలయ సిబ్బందిని, ప్రజలకు మేలు చేస్తున్న సంక్షేమ పథకాలను... పూర్తిగా నిలిపివేయటమే.. చంద్రబాబు ఉద్దేశమని... తెలుగుదేశం పార్టీ విధానాలను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## గన్నవరం నియజకవర్గం టీడీపీలోకి వలసల పరంపర



గన్నవరం, మార్చి 31, మేజర్ న్యూస్ : ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు సంసోను, మూలారు వెంకయ్య, గోల్కొండ మత్తయ్య, కంతేటి జోజిబాబు, కంతేటి రాంబాబు, గోల్కొండ రవిచంద్ర, గొల్లపల్లి వంశీ, చలపాటి కనకరావు, చావల రాజేష్,పల్లిపోగు కిషోర్ వైసీపీ నుంచి టీడీపీలో చేరగా గన్నవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూట మి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు. ఈ కార్యక్రమంలో బచ్చుల బోసు, జాస్తి శ్రీధర్, జూపల్లి సురేష్, మద్దినేని వెంకటేశ్వరరావు, ఆరుమల్ల క్రిష్ణారెడ్డి, షేక్ అబుల్యజ్, చీమలదండు శివ రామకృష్ణ, మేడెపల్లి రమ, తంగిడాల శ్రీని వాసరావు, యల్ల రఘు, బోడపాటి రవి, నిడమర్తి నరేష్, బత్తుల రూప్ కుమా ర్, బడుగు శ్యామ్, యోహాన్, తులిమిల్లి ఝాన్సీ, కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, జాస్తి మురళి, జాస్తి మురళి కృష్ణ, కంభంపాటి బాబి, గూడపాటి తులసిమోహన్, కొనసాని శివాజీ, చిక్కవరపు నాగమణి పాల్గొన్నారు.

## నేడే టీడీపీ ప్రచారం ప్రారంభం



కంచికచర్ల మార్చి 31 మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారాన్ని సోమవారం కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామం నుండి ప్రారంభించడానికి శ్రీకారం చుట్టారు.వాస్తు రీత్యా ఈశాన్యం నుండి ప్రచారం ప్రారంభిస్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్మికతో ఈ గ్రామం నుండి ప్రచారానికి సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఆది నుండి తెలుగుదేశం ప్రచారం ఈ గ్రామం నుండే ప్రారంభం కావడం విశేషం. ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ గ్రామము మెయిన్ సెంటర్ నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది. కావున ఎన్డీఏ కూటమి నేతలు,కార్యకర్తలు అందరూ తప్పక హాజరై ఎన్నికల ప్రచార కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య కోరారు.

## ఎమ్మెల్సీ అరుణ్ కుమార్‌ని కలిసిన బీసీ సంఘం నాయకులు యరగొర్ల రామారావు



నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్: పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పూలే -అంబేద్కర్ రాజ్యాధికార సమితి అధ్యక్షులు, బీసీ సంఘం నాయకులు, రిటైర్డ్ పోలీసు అధికారి యరగొర్ల రామారావు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.. అనంతరం పలు విషయాలపై కొద్దిసేపు వారితో ముచ్చటించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నృసింహ సోమయాజి వైశ్య సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మి నృసింహ సోమయాజి వైశ్య సమాజము నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్స వ సమావేశం, వైశ్య సమాజా నికి విశేష సేవలను అంది చిన గుడివాడ వెంకట గున్న య్య శెట్టికి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం జనసేన బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కొనకళ్ల నారాయణ కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన వల్లభనేని బాలశౌరి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి. కొనకళ్ల నారాయణరావు, కొల్లు రవీంద్ర బాలశౌరికి అభినందనలు తెలియజేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కలిసి మచిలీపట్నం పార్లమెంట్ లో ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని బాలశౌరి అన్నారు. మచిలీపట్నంలో స్థానిక నాయకత్వం అభివృద్ధిని అడ్డుకుంటోందన్నారు. ఒక ఎంపీగా ఎన్నో ప్రాజెక్ట్ లు మచిలీపట్నంకు తీసుకొచ్చా.. బందరు పోర్టు పనులు ప్రారంభమయ్యాయంటే అది నా కృషే..పట్టాభి సీతారామయ్య, పింగళి వెంకయ్య వంటి స్వాతంత్ర సమరయోధులను విస్మరించిన వ్యక్తులు మచిలీపట్నంలో ఉన్నారన్నారు. యూనియన్ బ్యాంక్ వాళ్లతో మాట్లాడి పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి రూ.40కోట్లు తెచ్చా.. సీఎం జగన్ రెండు ఎకరాలు స్థలం కేటాయించారు.. కానీ స్థానిక వైసీపీ నాయకత్వం స్మారక భవనాన్ని అడ్డుకుందన్నారు. అనుమతులు రాకుండా చేసింది.. స్మారక భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలం పక్కనే 2 ఎకరాల్లో వైసీపీ కార్యాలయం కట్టుకున్నారన్నారు. అతి పెద్ద పార్టీ బీజేపీ కేంద్ర కార్యాలయంలోనే ఢిల్లీలో ఎకరం స్థలంలో నిర్మించారని, ఒక జిల్లా వైసీపీ కార్యాలయానికి రెండు ఎకరాల స్థలం అవసరమా అన్నారు.



## అరాచక పాలన ముగింపునకు సమయం దగ్గర పడింది

నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్: పట్టణం లోని కాకాని నగర్‌లో పట్టణ టీడీపీ కౌన్సిలర్లు టీడీపీ నేతలతో కలిసి ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పున్నవెల్లి శ్యామల, గుండల నాగమణి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు అనాసాగరం గ్రామం నుంచి వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా వారిని వారి కార్యాలయంలో పార్టీ కండువా కట్టి కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 4 సంవత్సరాల 10 మాసాలలో రాష్ట్ర ప్రజానీకాన్ని జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు.మళ్లీ ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేస్తే రాష్ట్రంలో ఏ ఒక్కరు బ్రతికే పరిస్థితి లేదు. అభివృద్ధి లేదు పరిశ్రమలు, యువతకు ఉపాధి లేక రాష్ట్ర యువత భవిత పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయింది.రానున్న ఎన్డీఏ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పించి డీఎస్సీ ని కూడా ప్రకటిస్తారు.రాష్ట్ర ప్రజానీకం ఓటు అనే ఆయుధంతో మే 13న జరగనున్న ఎన్నికలలో వైసిపి పార్టీని కూకటివేళ్ళతో సహా పేకలిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేకే వృద్ధాశ్రమంలో గర్మిడి గంగయ్య వర్ధంతి కార్యక్రమం



నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్ : మండలంలోని మాగల్లు కేకే వృద్ధాశ్రమంలో తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు గరిమిడి గంగయ్య ద్వితీయ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో సంస్మరణ, చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్న వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యుల గరిమిడి ప్రభాకర్,, ఆశ్రమ నిర్వాహకులు, మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపును కాంక్షిస్తూ రాష్ట్ర ప్రజానీకం వేచి చూస్తున్నారు



నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్: పట్టణంలో ఆదివారం నాడు పట్టణ టీడీపీ కౌన్సిలర్లు టీడీపీ నేతల బృందంతో కలిసి రామన్నపేట రోడ్డు భారత టాకీస్ రోడ్డు వద్ద తొలగించిన డివైడర్ నిర్మాణాలను ఎన్డీయే కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నాలుగు రోడ్ల కూడలి వద్ద సర్కిల్ ఉండాలని డివైడర్ నిర్మాణం సరైన నిర్ణయం కాదని ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరిగిన తొలినాళ్లలోనే అధికార పార్టీ నేతలకు తెలియజేశాము. ఈ డివైడర్ నిర్మాణంతో ప్రయాణికులు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురైన మాట వాస్తవం. ఈ సమస్య పోరాటానికి ఆనాడు ప్రజల పక్షాన నిలబడి మేము ప్రశ్నించాము ప్రజల పక్షాన నిలబడి ప్రజాప్రయోజనార్థం తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం చేపట్టిన అధికార పార్టీ నేతలు ఎప్పుడు బురద జల్లే పనిలోనే ఉంటారు.గత రాత్రి ఈ డివైడర్ నిర్మాణాలను అర్ధరాత్రి సమయంలో తొలగించారు. ఈ తొలగింపుతో నందిగామ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పేర్ని కిట్టు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఏసుక్రీస్తు సువార్త సందేశంలో పాల్గొని ఫాదర్ తో దీవెనలు, హాజరైన భక్తులకు దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రార్థనలో ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈస్టర్ పండుగ సందర్భంగా మచిలీపట్నం చిన కరాగ్రహారం చర్చిలో ప్రార్థనలో టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

## ఆదివారం ఆటవిడుపు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సరస్వతి సామ్రాజ్య అధ్యక్షతన ప్రతి ఆదివారం జరుగు కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం ఉదయం విద్యార్థినులకు స్కిప్పింగ్ గేమ్



(తాడు ఆట) నిర్వహించారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం కలిగించటం, వాటి శరీరం ఫిట్నెస్ కలిగి ఉండటం, ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది,, చెడు కొవ్వును తొలగించుతుంది అందువల్ల పిల్లలను ఆటలు ఆడించాలని గ్రంథాలయాధి కారిని కె.రమాదేవి. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ భాగవతుల సీతారామ శర్మ, సంగీతం టీచర్ మాధురి, విద్యార్థిని తల్లిదండ్రులు స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి అందజేశారు. ప్రథమ బహుమతి తరుణి, ద్వితీయ బహుమతి కీర్తన, తృతీయ బహుమతి రాజేశ్వరి, కన్సోలేషన్ గాయత్రి విజే తలగా గెలుపొందారు.

## లక్ష ఓట్ల మెజార్టీతో వల్లభనేని మరొకసారి గెలిపిస్తాం జనసేన వీర మహిళలు వెల్లడి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** మచిలీపట్నం పార్లమెంట్ జనసేన, టీడీపీ, భాజపా ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాల శౌరి ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించడం అభినందనీయమని మరొకసారి మచిలీపట్నం పార్లమెంటు నుండి లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో బాలశౌరి గెలుపొందడం ఖాయమని అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళలు తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా అవనిగడ్డ నియోజకవర్గానికి వచ్చిన వల్లభనేని బాల శౌరి అవనిగడ్డ నియోజకవర్గ వీర మహిళలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర సర్పంచ్ ల సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన నాయకులు చిలకలపూడి పాపారావు నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో వల్లభనేని బాలశౌరి తో జనసేన పార్టీ వీర మహిళలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బాలశౌరి కి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, వీర మహిళలు బచ్చు కృష్ణకుమారి, విజయ లక్ష్మి, కేత రాజు వలి, మత్తి శివ పార్వతి, సాన లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయండి





**నందిగామ, మార్చి 31,మేజర్ న్యూస్:** పట్టణంలోని మెయిన్ బజార్ 8వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలన లో ఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది. నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం, నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈస్టర్ సందర్భంగా రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ



**మైలవరం, మార్చి 31, మేజర్ న్యూస్ :** మైలవరం మండలంలోని వెల్వడం గ్రామం మెట్రోపాలిటన్ మిషన్ చర్చ్, గ్రస్ గ్రాసెల్ఫ్ టీం వారి ఆధ్వర్యంలో ఈస్టర్ సందర్భంగా మైలవరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో ఆదివారం ఉదయం రోగులకు పళ్ళు, రొట్టెలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేవ. మనిషి, ఎడ్వర్ రత్నాకర్ సోదరులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు, సహాయకులు కూడా పాల్గొన్నారు.

## వంశీ అఖండ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు



**గన్నవరం, మార్చి 31, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ ఎనికేపాడు గ్రామంలో ఆదివారం పర్యటించారు. ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో వంశీ అఖండ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, వైసీపీ అభిమానులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దేశం పార్టీ శ్రేణులు శంఖారావ ప్రచారం

### సూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి అందజేత

**కంచికచర్ల మార్చి 31 మేజర్ న్యూస్ :** టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమం జరిగింది. స్థానిక వసంత కాలనీ లో ఆదివారం తెలుగుదేశం జనసేన నాయకులు కలిసి శనివారం సూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న నందిగామ నియోజకవర్గ టీడీపీ జనసేన బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థిని తంగిరాల సౌమ్యతో పాటు విజయవాడ పార్లమెంట్ సభ్యులు శివనాథ్ నుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ తాడపనేని లక్ష్మణరావు, బూత్ కన్వీనర్లు కేబుల్ ప్రసాద్ తోట మల్లి,నాగవరపు స్వామి,ఇమ్రాన్, షేక్ రఫీ,నాగవరపు జ్యోతి,జనసేన నాయకులు నాయన సతీష్,తోట ఓంకార్, తదితర టీడీపీ జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# యస్‌జీయఫ్ మోడరన్ పెంటాత్లేన్‌లో ఉమ్మడి కృష్ణాకు 6 పతకాలు

**గన్నవరం, మార్చి 31, మేజర్ న్యూస్ :** తిరుపతి లో ఈ నెల 30,31 తేదీలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 19,17 మోడరన్ పెంటాత్లేన్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టు క్రీడాకారులు 6 పతకాలు కైవసం చేసుకున్నట్లు పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్సులు కొడాలి రవి కాంత, దాసరి శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో ఆదివారం నాడు తెలిపారు. అండర్ 19 విభాగం లో వై. రోహిత్ మల్లిఖార్జున్ ప్రతిభ కనబరచి పసిడి పతకం కైవసం చేసుకోగా, వి. గిరీష్ రజత పతకం, బి. గిజ్ఞాష్ చతుర్ధ స్థానంలో లోనిలిచారు. అలాగే బాలికల విభాగం లో ఉప్పలపాటి ప్రేమామృత పసిడి పతకం, కొయ్య హర్ష మేఘన రజత పతకం సాధించారు. అండర్ 17 బాలికల విభాగం లో వెలగపూడి నిధన పసిడి పతకం సాధించినట్లు రవి కాంత శ్రీనివాసరావు లు తెలిపారు. కాగా ఈ ఆరుగురు, రాకేష్ స్టాండ్ బై క్రీడాకారులు త్వరలో మహారాష్ట్రలో వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. క్రీడ లో అసమాన నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులకు వీరికి చక్కటి సూచనలు ఇచ్చిన శిక్షకులు సి.హెచ్. భవాని (పి. డి జడ్ పి హెచ్ స్కూల్ ముదునూరు) శ్రీనివాసరావు లను కృష్ణా జిల్లా




ఆర్. ఐ. ఓ పి.రవి కుమార్, యన్ టి ఆర్ జిల్లా డి. వి. ఇ ఓ సి యస్. యస్.యన్ రెడ్డి ఉమ్మడి కృష్ణా జిల్లా మోడరన్ పెంటాత్లేన్ సంఘం ఇంచార్జి ధనియాల నాగరాజు అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరచాలని వారు సూచించారు.

# సంగం డైరీ చైర్మన్‌గా ధూళిపాళ్లను తప్పించండి

## వైసీపీ పొన్నూరు అభ్యర్థి అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియలో సంగం డైరీ ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడేందుకు సిద్ధమవుతున్న పొన్నూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను మూడు నెలల పాటు సంగం డైరీ చైర్మన్ పదవి నుండి దూరంగా ఉంచాలంటూ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పొన్నూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం జరిగిన సంగం డైరీ పాలకవర్గ సమావేశంలో తెలుగుదేశం పార్టీ చొక్కాలు ధరించి జేబుకు సైకిల్ గుర్తును పెట్టుకొని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యవహరించిన తీరును ఆయన తప్పు పట్టారు. సంగం డైరీ ద్వారా బోనస్ ల రూపేనా డబ్బును గిఫ్ట్ లను అందజేయడం ద్వారా ఎన్నికలలో తనకు ఓటు వేయాలని ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు ప్రత్యక్షంగా దొరికినందున ఎన్నికల అధికారులు దీన్ని ప్రామాణికంగా తీసుకొని ధూళిపాళ్లను మూడు నెలల పాటు సంఘం డైరీ చైర్మన్ పదవికి దూరంగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతోపాటు రెండు రోజుల క్రితం చింతలపూడి గ్రామంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్టిక్కర్ తో 610 సైకిలను ఎన్నికల ప్రలోభాలకై తాయిలాలుగా ఇచ్చేందుకు సిద్ధం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీనిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని తాను చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమావేశాలలో వాలంటీర్లు పాల్గొన్నారన్న తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు పై స్పందించిన ఆయన మాట్లాడుతూ సామాన్య ఓటరుగా వారు పాల్గొన్నప్పుడు తీసిన ఫోటోలను అడ్డుపెట్టుకొని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్సీపి పార్టీపై అభిమానం ఉన్న వాలంటీర్లు ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల ప్రక్రియలో పాల్గొనవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. వైసీపీ ఆధ్వర్యంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరిగినట్లు ధూళిపాళ్ల నరేంద్ర చేస్తున్న ఫిర్యాదులపై స్పందిస్తూ తాను సర్వే ఆఫ్ ఇండియాకు సర్వే చేయటానికి తన ఖర్చులతో చేయించేందుకు సిద్ధమని మీరు సిద్ధమా అంటూ సవాలు విసిరితే ఇప్పటివరకు స్పందన లేదని సర్వే ఆఫ్ ఇండియా ద్వారా సర్వే చేయిస్తే ఏ సమయంలో ఎవరి కాలంలో ఎంత గ్రావెల్ తవ్వకాలు జరిగాయో బయటపడతాయని వారు వెనక్కి తగ్గుతున్నారని అంబటి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మన పొన్నూరు ప్రాంతానికి ఏమాత్రం సేవ చేయని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హుడు కాదని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపి అభ్యర్థులు ఎంపీ అభ్యర్థి అయిన కిలారి వెంకట రోశయ్యను ఎమ్మెల్యే అభ్యర్థి అయిన అంబటి మురళీకృష్ణ అను నన్ను భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు.

గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ అక్రమాల మయమైన ధూళిపాల నరేంద్ర కుమార్ సచీలుడుగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదన్నారు. పొన్నూరు ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు లేనందున తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రభుత్వం చే అతి తక్కువ ధరకు కొనుగోలు చేసిన దేవస్థాన భూముల ఇళ్ల స్థలాలు కేటాయించి వాటికి సిగ్గు లేకుండా నీ కుటుంబ సభ్యుల పేర్లు డివిసి కాలనీ డి ఆర్ కే కాలనీ వైష్ణవి నగర్ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి కాలనీ ల పేరిట వాటికి నామకరాలు చేసుకున్నారని ఆయన దుయ్యబట్టారు. దేవస్థాన భూములను స్థలాలను ఒక్క గజం కూడా తాను అమ్మనీయనని కిలారి పేర్కొన్నారు. ఆటోనగర్ ఏర్పాటుకు మాత్రమే లీజు కొరకు ఆర్డర్లు తేవడం జరిగిందని అన్ని తెలిసినా వాటిని నమ్మించి మోసం చేసేందుకు ధూళిపాళ్ల చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.సంగం డైరీ పాల రైతుల బోనసులను కాజేసి వాటితో డివిసి హాస్పిటల్ నిర్మించుకొని కార్పొరేట్ హాస్పిటల్ తరహాలో ఫీజులు వసూలు చేస్తున్నారని పాడి రైతుల దగ్గర సైతం డబ్బులు వసూలు చేస్తూ వారిని మోసం చేస్తున్నారన్నారు. 25 ఏళ్లుగా నీవు చేయలేని అభివృద్ధిని మేము చేశామని పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నీవు చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నీవు వేయి జన్మలెత్తినా మా హయాంలో చేసిన అన్ని అభివృద్ధి పనులు చేయలేవని ఆయన సవాలు చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ లావాదేవీలు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు




పెదకాకాని మేజర్ న్యూస్ : భారత రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో బ్యాంకు లావాదేవీలు ప్రభుత్వ పథకాల పై అవగాహన కార్యక్రమం మండల కేంద్రమైన పెదకాకాని పరిధిలోని నంబూరు గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంబూరు గ్రామ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ రవికుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాదారులు డిపాజిటర్స్ తెలుసుకోవలసిన నియమాలు పొందవలసిన సేవల గురించి డిపాజిటర్స్ కు భారత ప్రభుత్వం కలగజేస్తున్న పథకాల గురించి సభలో వివరించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా హాజరైన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ రీజినల్ మేనేజర్ డి రఘురామయ్య మాట్లాడుతూ ఆర్ బి ఐ ఆధ్వర్యంలో ఆర్టిస్ ఆర్.బి.ఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ వలన ఖాతాదారులకు మరిన్ని ఉపయోగాలు ఉంటాయని తెలియజేశారు. బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత ఆ ఎకౌంటు దారులకు భారత రిజర్వ్ బ్యాంక్ అందిస్తున్న వివిధ పథకాలను ఇన్సూరెన్స్ లు వాటిపై ఇచ్చే సబ్సిడీలను రుణాలను వాటి వలన కలిగే ప్రయోజనాలను రిజర్వ్ బ్యాంక్ ఖచ్చితమైన రూల్స్ ను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిడ్స్, కట్టి వరం, తెనాలి సెక్రటరీ ఎర్రు సాంబశివరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వంవారి ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు గురించి వివరిస్తూ ఈ పథ కాలను, రైతులందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

## నీటి సమస్యపై ఆందోళన వద్దు..

### కమిషనర్ నిర్మల కుమార్



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో వేసవి దృష్ట్యా ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడితే తమ దృష్టికి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వేసవి ఎండల తీవ్రతకు ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైతే మంచినీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు. నగర పరిధిలో ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారంకు టోల్ ఫ్రీ నెంబర్ 7093912653 ఏర్పాటు చేశామన్నారు. నగర పరిధిలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడే ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు.

## ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మహతీ స్వరసుధ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సినీ సంగీత విభావరి ప్రేక్షకు లను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, డాక్టర్ రామరాజు శ్రీనివాస్, లక్ష్మీశ్రీనివాస్ దంపతులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీ గాయకులు పత్రి నిర్మల, హేమమా లిని, జరీన, శకుంతల, డాక్టర్ డి.చకిత, ప్రద్యుమ్నసత్యోధ్భవి, స్టాలిన్‌బాబు, మధుబాబు, శివప్రసాదరావు, సాయిబాబు, సాంబశివరావు, పోతరాజు, వీర రాఘవరావు, గృహేంద్ర, వేణుగోపాలరావు తమ గాత్ర ధారణలో పలు సినీ గీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై అశోక్‌కు మార్, తబలపై వెంకట్, ప్యాడ్స్‌పై ప్రసాద్ వాయిద్య సహకారం అందించారు. ఎ.వి.కె. సుజాత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మధన్‌మోహన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## చంద్రబాబు కార్మిక ద్వేషి

### వైసీపీ టీయూసీ నేత బైరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబానికి చెందిన ట్రక్కు డ్రైవర్ శింగనమల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరాంజనేయులును ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైయస్సార్ టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డి రవీంద్రారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబుకు మొదటి నుం చీ పేదలంటే అలుసనీ.. ప్రత్యేకించి ఆయన యాజమాన్యానికి కొమ్ముకాసే పచ్చి కార్మిక ద్వేషి అని నిందించారు.చంద్రబాబు కంటే అధికంగా ఉన్నత చదువులు చదివి కూడా పొట్టకూటి కోసం గౌరవంగా డ్రైవర్ వృత్తిని చేపడితే హాహాహా...టిప్పర్ డ్రైవర్‌కు టిక్కెట్టు ఇచ్చారంటూ అవహేళన చేయడం చంద్రబాబుకే చెల్లిందని మండిపడ్డారు. ఇది అందరూ సమానమేనన్న అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అవుతుందని రవీంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బాబు అధికారంలోకి రాడనే మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు.ఇకనైనా తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో జనాగ్రహానికి గురికాక తప్పదని బై రెడ్డి హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ మరో మారు తిరుగులేని మెజార్టీ తో విజయం సాధించడం ఖాయమని బైరెడ్డి స్పష్టం చేశారు.

## వైసీపీకు చెందిన పలు కుటుంబాలు టీడీపీలో చేరిక





**మున్నూరు మేజర్ న్యూస్ :** స్థానిక ఏడవ వార్డుకు చెందిన వైసీపీ నాయ కులు ఆదివారం టీడీపీచి తీర్థం పుచ్చుకున్నారు. ఘనంగా పార్టీలోకి ఆహ్వానించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్థానిక 7 వ వార్డు సాయినగర్ కు చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, చల్లాపల్లి సోబ్రాజ్, కర్రా మహేష్, యాతాటి గోపి, పులి కిషోర్, వల్లపు అనిల్ ఆధ్వర్యంలో బిట్రా ప్రసాద్, నార్లా నాగరాజు, బిట్రా శ్రీను, దేవరకొండ కనకయ్య, కారుమూరి మస్తాన్, కె.గోపి, బిట్రా అంజి, కొటారి వెంకట్, కె.చంద్రం, కె.అంజి, జి.సురేష్, టీ.దామస్, టీ.సామియేలు, కారుమూరి వెంకటరావు, యడవల్లి ప్రసాద్ ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో పట్టణ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకారాన్ని అందిస్తా మని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఈస్టర్ వేడుకల్లో వెంకటరామిరెడ్డి



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** మాచర్ల పట్టణంలోని సుద్దగుంతల కాలనీలో ఒసన్న మందిరం లో ఈస్టర్ వేడుకల్లో భాగంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ క్రీస్తు మార్గము అనుసరణీయం అని అన్నారు. ఆయన వెంట మాజీ చైర్మన్ తురక కిషోర్ తదితరులు ఉన్నారు.



# జగన్ ది ఒక వికృత రాజకీయ క్రీడ

**సహజ వనరులను దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం.**

**గుంటూరు పశ్చిమ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో డాక్టర్ పెమ్మసాని.**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'జగన్ ఒక వికృత రాజకీయ క్రీడకు తెర తీశారు. ఆర్థిక వనరులను నిర్వీర్యం చేస్తూ, సహజ వనరులను దోచుకుంటున్నారు.' అని గుంటూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరులోని స్థానిక అమరావతి రోడ్డులో గల ఏ కన్వెన్షన్ హాల్లో ఆదివారం సాయంత్రం జరిగిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశానికి డాక్టర్ పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకుంటూ వచ్చిన అవినీతి సొమ్ముతో సిద్ధం పోస్టర్లు, సోషల్ మీడియాను ఈ ప్రభుత్వం నిర్వహిస్తోందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి అక్రమ, అవినీతి సొమ్ము అండగా ఉంటే పవన్ కళ్యాణ్ కు ఆయన అభిమానుల గుండెల నిండా ధైర్యం, ప్రేమే ఆస్తి, అండ అని తెలిపారు. జన సైనికులను మా గుండెల్లో పెట్టుకుని టీడీపీ కార్య కర్తల్లా చూసుకునే బాధ్యత తమదని పెమ్మసాని వివరించారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కష్టాలు, సుఖాలు వచ్చినా కలిసి పంచుకుందాం అనే నినాదంతో పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని, రాష్ట్రం, ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతోనే పవన్ పార్టీ స్థాపించారని చెప్పారు. పవన్ బాటను అనుసరిస్తూ తెనాలిలో గాజు గ్లాసు గుర్తుపై, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి పవన్ మనో సంకల్పానికి అండగా ఉందామని కార్యకర్తలకు గాదె వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు కోవెలమూడి రవీంద్రబాబు (నాని) తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అనుమానాస్పద మృతి



**తెనాలి క్రైమ్, మేజర్ న్యూస్:** రూరల్ మండలం సంఘంజాగర్ల శివాలయం రోడ్డులోని డంపింగ్ యార్డు వద్ద మహిళ(25) అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుడి చేతికి పది గాజులు,ఎడమ చేతికి పింక్ రంగు వాచ్,మెడలో తాడుకు వెంకటేశ్వరస్వామి, ఆంజనేయ స్వామీ బొమ్మలు కలిగిన ఒక బిళ్ళ,ఎరుపు రంగు పంజాబీ డ్రెస్,సుమారుగా 4.5 అడుగుల ఎత్తులో సన్నగా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. హత్య చేసి ఇక్కడ దహనం చేశారని పోలీసులు చెబుతున్నారు. డిఎస్పీ నేతృత్వంలో క్లూస్ బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు.సదరు మహిళది హత్యాగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఆనవాళ్లను బట్టి సమాచారం తెలిస్తే 9440796219,9440796170 నెంబర్లును సంప్రదించాలన్నారు.డిఎస్పీ వెంట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కోటేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

# స్వర్ణయుగంవైపు నడిపించే సారధి చంద్రబాబు

## పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రాన్ని రాతియుగం నుంచి స్వర్ణయుగంవైపు నడిపించే సారధి చంద్రబాబు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ....

-శ్రీకాళహస్తి లో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించారు.

-ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ ని తాను అని చెప్పారు.

-అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో మనం అండగా ప్రజలందరూ అండగా నిలవాలి.

-తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారు.

-జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయింది.

-అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్ తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయింది.

-జగన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయి.

-మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు నాయుడు ఉన్నారు.

-ప్రజలందరి కోసం నిలబడే నాయకుడు చంద్రాబాబు నాయుడు.

-మిమ్మల్ని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారు.

-యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారు. యువత భవిత మన బాబు బాధ్యత

-యువతా చంద్రబాబు నాయుడుతో కలిసి రావాలి. భవిష్యత్ ప్రయాణాన్ని తెలుగుదేశం పార్టీ చూసుకుంటుంది. మన సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి బాబు గారే డ్రైవర్.

-మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు... మీ జీవన ప్రయాణం లోను మీ చంద్రన్నే మీకు డ్రైవర్.

-మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శర వేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబు నాయుడుది.

-రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నా రాష్ట్ర భవిష్యత్ ప్రయాణానికి అనుభవం ఉన్న డ్రైవర్ గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకువెళతా అని మాట ఇస్తున్నా అని బాబు హామీ ఇచ్చారని గళ్ళా మాధవి గుర్తు చేసారు.

ంప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లను పంపిణి చేయాలి

సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షనలను పంపిణి చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఒకటో తారీఖున ఇవ్వాల్సిన పెన్షనలకు నిధుల కొరత ఏర్పడింది. జగన్ రెడ్డి తన అసమర్ధతను కప్పిపుచ్చుకోవటానికి ఎన్నికల కమిషన్ మీద నెపాన్ని నెడుతున్నాడని గళ్ళా మాధవి దుయ్యబట్టారు.

**ఈస్టర్ పండుగ సందర్భంగా పలు చర్చిల్లో గళ్లా మాధవి ప్రార్థనలు**

ఏసు క్రీస్తు పునరుత్థాన పవిత్ర దినం ఈస్టర్ సందర్భంగా.. గుంటూరులోని పలు చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు ఈస్ట్ అభ్యర్థి నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. ప్రేమ, శాంతి, అహింసా మార్గంలో మానవాళి యావత్తూ నడుచుకోవాలని.. క్రీస్తు చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరుతూ..అందరికీ.. ఈస్టర్ పండగ శుభాకాంక్షలను గళ్ళా మాధవి తెలిపారు

**శ్రీరామనవమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన.. గళ్ళా మాధవి**

ఈ నెల 17వ తేదిన శ్రీరామ నవమిని పురస్కరించుకొని గుంటూరు నగరంలో జరగబోయే భారీ రథయాత్రను విజయవంతం చేయాలనీ కోరుతూ శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యుల ఏర్పాటు చేసిన పోస్టర్ ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి ఆవిష్కరించారు. వచ్చే శ్రీరామ నవమి రథయాత్ర వేడుకల్లో పాల్గొనాలని.. ఉత్సవ కమిటీ సభ్యులు గళ్ళా మాధవికి విజ్ఞప్తి చేశారు.



## బీసీల అభివృద్ధి టీడీపీతోనే..

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే అని కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణం లోని నరిశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన మాచర్ల నియోజకవర్గ వడ్డెరల ఆత్మీయ సమావేశంలో లావు శ్రీకృష్ణ దేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో బీసీ లు ఎంతో ఇబ్బంది పడ్డారని, టీడీపీ అధికారంలోకి రాగానే ఈ పరిస్థితిని మార్చి నూతన ఉత్సాహాన్ని నింపుతాం అన్నారు. రిజర్వేషన్ లు కల్పించి స్వయం సమృద్ధి కల్పిస్తామని అన్నారు. బీసి కార్పొరేషన్ లకు తగినన్ని నిధులు సమాకూరుస్థామన్నారు. విద్యపరం గా అభ్యున్నతి కోసం టీడీపీ ఇప్పటికే కలలకు రెక్కలు అనే స్కీం ను తెచ్చినట్లు చెప్పారు. బీసీ లకు రక్షణ చట్టం కల్పిస్తామన్నారు. ఇక వడ్డెర కుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటామని, కమ్యూనిటీ హల్ నిర్మాణం చేయిస్తామని అన్నారు. స్మశాన వాటిక నిర్మాణాని కి నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. నిత్యం కష్టించి శ్రమించే వడ్డెరలను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రిజర్వేషన్లను పునరుద్ధరించి ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే వడ్డెరల ఆధీనంలో ఉన్న క్వారీలను బలవంతంగా బెదిరించి లాక్కున్నారని తాము అధికారంలోకి రాగానే తిరిగి క్వారీలను వారికే అప్పగిస్తామన్నారు. అలాగే క్వారీలలో పనుల కు అవసరమైన జెసిబిలు పనిముట్లు సబ్సిడీపై ఇప్పిస్తామన్నారు. బీసీ చట్టాన్ని అమలులోకి తెచ్చి వారికి సాంఘిక భరోసా ఇస్తామన్నారు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల మధుబాబు, యాగంటి మల్లికార్జున రావు, కొమ్మెర దుర్గారావు రాయపాటి అరుణ, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, బండారు కృష్ణవేణి, తన్నీరు ఆంజనేయులు వీరాస్వామి వల్లపు కృపారావు తురక వీరాస్వామి వేముల ఆంజనేయులు ఓర్సు క్రాంతికుమార్, ఓర్సు కోటేశ్వరరావు, దేరంగుల శ్రీనివా సరావు, భక్తుల రమణ, మంజుల వెంకటేశ్వర్లు, బండారు శీను, బత్తుల గురువులు మంజుల అంజి కొమ్మెర శివ మహంకాళి శీను బత్తుల శీను కొమ్మెర రామకృష్ణ వడ్డెర కుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీస్తుమార్గం అందరికీ అనుసరణీయం

**ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** దయ, త్యాగం, కరుణ ఎంతో గొప్పవనే సందేశాన్ని తన జీవితం ద్వారా విశ్వ మానవాళికి అందించిన మహోన్నతుడు క్రీస్తు అని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అని ఆయన తెలిపారు. ఏసీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, దళిత మేధావి ముత్యం నివాసంలో ఆదివారం జరిగిన ఈస్టర్ పర్వదిన వేడుకలలో లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యాన్ని అంతం చేయాలని చూసిన ప్రతిసారీ అది ఏదో ఒక రూపంలో జన్మిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. హింస, ద్వేషాలు కేవలం మరణాన్ని మాత్రమే మిగిల్చితే.. ప్రేమ, క్షమాగుణాలు జీవితత్వానికి నూతనత్వాన్ని ఇస్తాయన్నారు. ఈ సత్యాన్ని నిరూపించడానికి సమాధి నుంచి సజీవుడై ఏసు ప్రభువు లేచి వచ్చారని ఆయన వెల్లడించారు. ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం, విశ్వ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరికీ క్రీస్తు మార్గం అనుసరణీయమని ఆయన సూచించారు. యావత్ క్రైస్తవ సమాజానికి లేళ్ళ అప్పిరెడ్డి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ వేడుకలకు హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణను లేళ్ళ అప్పిరెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# దివిసీమలో ఘనంగా ఈస్టర్ వేడుకలు








**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ లోని పలు ప్రాంతాల్లో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయితీ పరిధిలోని కోటగిరి లంక ఆర్ సీ ఎం చర్చి ఫాదర్ జి సురేష్ మెర్లో ఆధ్వర్యంలో క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. తొలుత సిలువ గుహ వద్ద ఫాదర్ సురేష్ మెర్లో, ఫాదర్ గొరుముచ్చు క్రీస్తురాజు ప్రత్యేక ప్రార్ధనలు చేసి పాస్కా క్యాండిల్ని వెలిగించారు. అనంతరం ఒకరికొకరు క్యాండిల్స్ వెలిగించుకుని కోటరిగిలంక చర్చి వరకూ ప్రదర్శన చేశారు. ఎంపీ వీ బాలశౌరి, సర్పంచ్ లు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఫాదర్స్ సురేష్ మెర్లో, క్రీస్తురాజు ఈస్టర్ సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు మానవుల పాపపరిహారం కోసం మానవ జన్మ తరించి సిలువపై మరణం పొంది తిరిగి మూడవ రోజున లేచి పునరుత్తానం నొందిన గొప్ప దేవుడని కొనియాడారు.

ఈ సందర్భంగా కొంతమందికి జ్ఞానం స్నానం అందించారు. అనంతరం సురేంద్ర సమకూర్చిన కోడిగ్రుడ్లను విశ్వాసులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలపించిన భక్తి గీతాలు విశ్వాసులను భక్తి పారవశంతో ముంచెత్తాయి. స్థానిక రెండవ వార్డులోని బేతేల్ ప్రార్ధనా మందిరంలో జరిగిన ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్పంగా రెవ. డాక్టర్ బి పాల్ మేయర్ ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఎమ్మెల్యే సింహాద్రి కి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘస్తులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



**కృత్తివెన్ను మార్చి 31 మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం తెల్ల వా రుజామునే సమాధుల తోట లోనికి వెళ్లి తమ పితరుల సమా ధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దేవాలయాల్లో ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. కొమాళ్ల పూడి ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ స్పర్జన్ కుమార్ ఆధ్వర్యంలో సీతనపల్లి కొమళ్ళపూడి ముని పెడ గరిసిపూడి తదితర గ్రామాలలో పునరు త్థాన దిన ఆరాధనలను జరుపుకున్నారు. క్రీస్తు చనిపోయి పాతి పెట్టబడి మూడో దినమున తిరిగి లేచిన శుభదినాన్ని ఈస్టర్ వేడుకలుగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలతో పాటు దైవ సందేశాన్ని అందించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రార్థన మందిరా లలో ఈ పునరుత్థాన ఆరాధనలను ఘనంగా నిర్వహించారు. ఆరాధనలో చేబ్రోలు మరియమ్మ, నందూరి అహరోను, సంఘ పెద్దలు ఈదా జార్జ్, యోబు రాజు, కాంతారావు, చింతల దానియేలు, తంబి, దీన రాజు, యాకోబు, కౌన్సిల్ మెంబర్ పీతల దేవమణి, గూట్ల రజిని సంఘస్తులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.





## రెడ్డిగూడెంలో ఈస్టర్ వేడుకలు

**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండలంలో ఏసుక్రీస్తు పునరుత్థానపు సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు జరుపుకునే ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి గ్రామంలో ఉన్న క్రైస్తవ భక్తులు ఆదివారం తెల్లవారుజామునుండే మల్లె పూలతో అలంకరించిన చర్చీలలో చేరి ఏసుక్రీస్తు మరణాన్ని జయించి సమాధిలో నుంచి లేచాడనే ఆనంద గీతాలు పాడుతూ ఉత్సాహంగా ఈ వేడుకలను కొనసాగించారు. మండల కేంద్రంలో గల సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో రెవరెండ్ జి విశ్వనాథ్ దైవ సందేశం అందించారు. ఏసుక్రీస్తు మృతి చెంది మూడోవ దినమున సమాదిలో నుండి తిరిగి లేచాడని, ఇది ఒక గొప్ప పరిణామం అని కనుక క్రీస్తునందున్న వారికి ఏ శిక్షా విధి లేదని అన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## క్రైస్తవ జీవితం ఆధునిక మానవాళికి ఆదర్శనీయం





**పెదకాకాని మేజర్ న్యూస్ :** పవిత్ర క్రైస్తవ జీవితం ఆధునిక మానవాళికి ఆదర్శనీయమని ఫాదర్ రెవరెండ్ పూదోట నవీన్ పేర్కొన్నారు ఆదివారం ఈస్టర్ పండగ వేడుక సందర్భంగా నంబూరు గ్రామం ఏసు పవిత్ర హృదయం పుణ్యక్షేత్రం ఆర్.సి.యం చర్చ్ నంబూరులో ఈస్టర్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు పండుగ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ పూదోట నవీన్ వాక్యోపదేశం చేయుచు ఈస్టర్ పండుగ అనగా అసత్యంపై సత్యము గెలిచిన రోజు చీకటిపై వెలుగు గెలిచిన రోజు అన్యాయముపై న్యాయం గెలిచిన రోజు మరణముపై ఉత్తానము గెలిచిన రోజు అందుకే యావత్ ప్రపంచం ఈరోజు యేసు పునరుద్దాన దినము ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని ప్రసంగించి యావత్ ప్రపంచం కూడా ఏసుప్రభువు మార్గంలో నడి చిన యెడల ప్రపంచ శాంతి సమాధానములతో ఉండు నని ప్రసంగించారు క్రీస్తు పునరుద్ధానం ద్వారా ఆయన వసగే శాంతి, సమాధానములు, సంతోషము ప్రేమ మానవాళి జీవితాలకు చేకూరాలని ఆశీర్వదించి ప్రార్థించారు. మనమందరం ఉద్దాన ప్రజలుగా జీవిస్తూ ఆ ఉత్థాన ప్రభువునకు సాక్షులు గా ఉండాలని బోధించారు. చర్చి కన్వీనర్ డాక్టర్ కూచిపూడి మోహన్ రావు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏసుప్రభువు తెలియజేసిన మార్గంలో నడుచుకొని క్రమశిక్షణ విశ్వాసము పెంపొందించుకోవాలని కోరారు. క్రీస్తు పునరుద్దానము దినమును గుర్తుగా బాణాసంచా పేల్చి ఆనందాన్ని సంగస్తులు వ్యక్తపరిచారు అనంతరం పునర్జీవానికి సంకేతముగా ఈస్టర్ కోడిగుడ్లను ఆశీర్వదించి విశ్వాసులకు అందజేశారు చర్చి పెద్దలు కోడూరు కనకరాజు వల్లభాపురం హృదయ రాజు, డీకన్ థామస్,మరియన్న యూత్ కోఆర్డినేటర్ పల్లపాటి సురేష్ తదితరులు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు యూత్ వారు మరియ దళ సభ్యులు దీక్షాపరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ చొరవతోనే అబ్రహాం రచనలకు జీవం సినీ నటులు జీవా

**తెనాలి,మేజర్ న్యూస్:** మరుగున పడుతున్న నూతక్కి అబ్రహాం రచనలను ప్రభుత్వం చొరవ తీసుకుని వెలుగులోకి తేవాలని సినీ నటులు జీవా అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా కొలకలూరులోని సమాధులు తోటలో మధురకవి నూతక్కి అబ్రహాం సమాధి వద్ద ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ నటులు జీవా మాట్లాడుతూ ప్రభుత్వం చొరవతో ఆయన రచనలను వెలుగులోకి తేవాలని,కేవలం దళితుడవడంతోనే ఆయన రచనలకు ప్రాధాన్యం లేకుండా పోయిందన్నారు. మత్కుణం,పాపక్షమ రచనలు ఆయానకెంతో పేరుతెచ్చాయని తెలిపారు. ఆయన వెంట పాపక్షమ నాటక గాయకులు పులి పుష్పరాజు ఉన్నారు.

## ఈస్టర్ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఈస్టర్ పండుగ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గంలోని పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు, చింతలపూడి గ్రామాల్లో, పొన్నూరు పట్టణం 23వ వార్డు పాత పొన్నూరు చర్చ్, 12వ, 13వ వార్డు లో పెద్ద చర్చి లో జరిగిన ఈస్టర్ పండుగ వేడుకల్లో ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుత కార్యాలు చేసిన క్రీస్తు అన్నారు. క్రీస్తు యేసు ప్రేమను గూర్చి, మంచి చెడులను గూర్చి బోధిస్తూ పలు అద్భుత కార్యాలు చేశారన్నారు. ఆయన రోగులను స్వస్థపరిచాడు.గుడ్డివారికి చూపును రప్పించాడు. కుంటి వారికి నడకనిచ్చాడు. చనిపోయినవాళ్లను తిరిగి బ్రతికించాడు. అయిదు రొట్టెలు, రెండు చేపలతో అయిదువేల మందికి సమృద్ధిగా ఆహారం పెట్టా డు. సముద్రంలో తుఫానులను నెమ్మదింపచేశాడు. ఇలా ఎన్నో అద్భుత కార్యాలు చేశాడు. తాను దైవ కుమారుడినని, ఈ లోకంలో ప్రేమ, శాంతి, న్యాయం గల రాజ్యాన్ని స్థాపిస్తానని ప్రకటించాడని క్రీస్తు ని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్




**నందిగామ, మార్చి 31, మేజర్ న్యూస్:** పట్టణంలోని డి.వి.ఆర్.కాలనీ 17 వ వార్డులో గ్రేస్ ఫెలోషిప్ వారి కృపా ప్రార్ధన మందిరంలో "ఈస్టర్ పండుగ" సందర్భంగా పాస్టర్ రెవరెండ్ హనోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏసుప్రభు యొక్క జీవిత వ్యాఖ్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.